మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పాలమూరు బిడ్డగా

గర్వపడుతున్నా..

- పాలమూరు అంటే ఒకప్పుడు వలసల జిల్లా
- అచ్చంపేటను దేశానికే ఆదర్శంగా మార్చుదాం..
- ఇందిరా సౌరగిరి జల వికాసం పథకం గిరిజనులకు వరం
- రాష్ట్రంలోనే ప్రప్రథమంగా పారంభించడం ఆనందకరం
- కోటీ మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- మాచారంలో ఇందిరా సౌరగిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నల్లమల డిక్లరేషన్ విడుదల
- హాజరైన రాష్ట్ర మంత్రులు, ఎంపీ,ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

బహిరంగ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 19, ప్రభాతవార్త: ఒకప్పుడు నల్లమల్ల ప్రాంతం అంటే ఎంతో వెనుకబడిన ప్రాంతమని... ఎవరో నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలనే వారని, కానీ ప్రస్తుతం ప్రజల ఆశీస్సులతో ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రిగా వచ్చి ఇక్కడ అభివృద్ధి చేసే అదృష్టం తనకు కలిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన మహేంద్రనాథ్, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా రాణించిన జైపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావులు పుట్టిన ప్రాంతమని...ఈ విషయంలో తను నల్లమల్ల బిడ్డగా ఎంతో గర్వంగా ఉందన్నారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని ఈ విషయంలో మరింత అభివృద్ధి చేసేందుకు మంత్రి వర్గం ఎంతో కృషి చేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతికి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇందిరా సౌరగిరి జల వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యేలు... నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ ప్రాంతంలో ఉన్న మాచారంలో సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో మాచారానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధులకు కలెక్టర్ బాదావత్ సంతోష్, ఉన్నతాధికారులు పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతంపలికారు. అనంతరం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు స్థానికంగా ఉన్న సీతరామాంజనేయ స్వామి ఆలయానికి వెళ్ళి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల కోసం రూ.12,600 కోట్లకు సంబంధించిన నల్లమల డిక్లరేషన్ను ఆవిష్కరించారు. అంతకు ముందు ఇందిరా సౌరగిరి జల వికాసం పథకం పైలాన్ను ప్రారంభించారు. అనంతరం మాచారంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. పాలమూరు జిల్లా బిడ్డలను అప్పట్లో అన్ని ప్రాంతాల్లో కూలీ పనులు చేసేందుకు పిలిచేవారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అలాగే ఈ నల్లమల్ల అటవీ ప్రాంతంలో నల్లమల డిక్లరేషన్ సహచర మంత్రి వర్గంతో కలిసి చేయడం సంతోషమని... అప్పట్లో తాను అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణను గెలిపించాలని ఎన్నికల సమయంలో తాను కోరగా యాభైవేల పైచిలుకు మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించారని.. ప్రస్తుతం 65 మంది శాసనసభ్యులు ఉండటం వల్ల తాను నల్లమల్ల బిడ్డగా చెప్పుకోవడానికి గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఎంత బాధ్యత ఉందో తనకు ముఖ్యమంత్రిగా అంతే బాధ్యత తనకు ఉందని..నల్లమల్ల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలని... నిధులు విడుదల చేయాలని...

బహిరంగ సభలో పాల్గొన్న ప్రజలు

నల్లమల డిక్లరేషన్ను ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు , ఎమ్మెల్యేలు

ఈ ప్రాంతంలో ఉద్యోగ, విద్యను అందించాలని మంత్రులకు తెలియజేశానన్నారు. ఈ ప్రాంతంలో రైతన్నలు దున్నుకుంటే పోడుభూములు మంచి భూములుగా మారాయని... ప్రస్తుతం గిరిజనులు ఆత్మగౌరవంతో ఉండే విధంగా ఇందిరా సౌరగిరి జల వికాసం పథకం చేపట్టడం జరిగిందన్నారు. ఈ రోజు తమ చెంచు ఆడపడుచులతో మాట్లాడితే అలివేలు అనే మహిళ తోటల పెంపకం గురించి అవగాహన కల్పించుకున్నారని ఈ విషయంలో ఆనందకరంగా ఉందన్నారు. అలాగే ఇళ్ళకు, వ్యవసాయ అవసరాలకు సోలార్ విద్యుత్తుపై అవగాహన కల్పించడంతో పాటు సోలార్ తో విద్యుత్తు అవసరాలు తీర్చుకునేలా ఇళ్ళకు సైతం ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్కు ఆదేశాలిచ్చినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న రైతులందరికీ సోలార్ పంపుసెట్లను రాబోయే వంద రోజుల్లో ఉచితంగా అందచేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో అచ్చంపేట ప్రపంచానికి, దేశానికి ఆదర్శమని తెలిపారు. 2023 డిసెంబరు 7వ తేదీన అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో రైతులకు అన్ని రకాలుగా ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి వివరించారు. అప్పట్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని చెప్పారని, కానీ తాను మాత్రం తన ఫాంలో 150ఎకరాల్లో వరి పండించి అమ్ముకున్నారని సైటెర్ వేశారు. తమ ప్రభుత్వంలో సన్నరకం వడ్లను పండించినట్లయితే రూ.500 బోనస్ కూడా ఇచ్చామని చెప్పారు. ప్రస్తుతం వరి పండిస్తే ఉరి వేసుకోవడం మాట పక్కనపెట్టి లాభం చేకూరుతుందని, సన్న వడ్లు పండించమని తాను చెప్పిన రోజు కొందరు నాయకులు అవహేళన చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. అలాగే ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా అందరికీ సన్నబియ్యం అందిస్తున్నామని... ఈ విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పేదల ఇళ్ళల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు సన్నబియ్యంతో భోజనాలు చేసిన మాట వాస్తవమన్నారు. ప్రస్తుతం రేషన్ బియ్యం ఆత్మగౌరవాన్ని పెంచుకునే విధంగా మారిందన్నారు. రైతులు పండించిన సన్నవడ్లను తిరిగి ప్రజలకు సన్న బియ్యంగా అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెలా మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని...గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అలాగే ఆడబిడ్డలు, పొదుపు సంఘాల సభ్యులకు ఆర్టీసీ బస్సులను సైతం ఇచ్చి వాటికి ఆడబిడ్డలను యజమానులను చేసిన ఘనత తమకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

అంబానీ, అదానీలకే కాదు..

ఒకప్పుడు సోలార్ అంటే అదాని, అంబానీలకే అనుకునే వారని... ప్రస్తుతం ఆడబిడ్డలకు, గిరిజన పుత్రులకు సైతం అందించడం జరుగుతుందని తెలిపారు. దీంతో పాటు ఆడబిడ్డలకు పెట్రోల్ బంకులు సైతం కేటాయించి వారే స్వయంగా నడిపే విధంగా చేశామన్నారు. ఆడబిడ్డలకు హైదరాబాద్ -మిగతా4లో..

ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తిటౌన్, మే 19 ప్రభాత వార్త: ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు,అదనపుకలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య,ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ముఖ్యమంత్రి ప్రజావాణి,మంత్రిద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.సోమవారం ప్రజావాణికి మొత్తం 45ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 73 ఫిర్యాదులు

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 19,ప్రభాత వార్త: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి 73 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

నారాయణపేట,మే19 ప్రభాత వార్త: నారాయణపేట కలెక్టర్ కార్యాలయంలో సోమవారంత నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు అందాయి ప్రజావాణికి వచ్చి న ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి సముదాయ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఈఓ ఎం.వి.శైలేష్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

వనపర్తి, మే 19 ప్రభాతవార్త: జిల్లాలో మే 22వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐడిఓసి లోని ప్రజావాణి హాల్లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 22 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మే 22 నుంచి 29వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరానికి సంబంధించి 3631 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరానికి సంబంధించి 2092 మంది విద్యార్థులు, మొత్తంగా 5723 (జనరల్, ఒకేషనల్) విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఇందుకోసం 13 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్, సమయానికి ఆర్టిసి బస్సులు నడపాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతులతో పాటు ప్రథమ చికిత్స కిట్లతో ఏఎన్‌యం, ఆశా వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసేవిధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచెవిధంగా చూడాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సిసి టివి కెమెరాలు ఉండే విధంగా చూడాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకు వెళ్ళవద్దని సూచించారు. చీఫ్ సూపర్డెంట్లతో పరీక్షలకు సంబంధించి సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య మాట్లాడుతూ మే 22 నుండి 29 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలో ఉదయం 9 నుండి 12.00 వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉంటాయని వివరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అతను కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డివో సుబ్రహ్మణ్యం, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఉర్సు ఉత్సవాలు విజయవంతం చేద్దాం

- ఉరుసుకొచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- అలంపూర్ చౌరస్తా నుండి ఆర్టిసి బస్సులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి
- మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తాగునీరు పరిశుభ్రత వీధిలైట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి
- వంద మందితో పోలీసు బందోబస్తు
- నేడు గంధమును అందజేయనున్న తహసీల్దార్

ఉర్సు ఉత్సవాలను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్పీ,కమిషనర్

అలంపూర్, మే 19 ప్రభాతవార్త : 774 ఊర్సు వసుమహోత్సవాల ఏర్పాట్లపై అధికారులని ఏర్పాట్లను సిద్ధం చేశారు. నిర్వహించే షా అలీ పైల్వాన్ ఉరుసు బ్రహ్మోత్సవాలను ఆలంపూర్ పట్టణ కేంద్రంలో కుల మతాలకు అతీతంగాఎంతో వైభవంగా ప్రజలు ఘనంగా నిర్వహించుకుంటారు. 20వ తేదీ గంధం 21వ తేదీ చిన్న కిస్తీ, 22వ తేదీ పెద్ద కిస్తీ, 23వ తేదీ మహిళల ఊరుస్ నిర్వహించుకోవడం జరుగుతుంది. నేడు 20వ తేదీ గుల్బర్గా నుండి గంధమును మత పెద్దలు అలంపూర్ తాసిల్దార్ కార్యాలయంకు తీసుకురావడం జరుగుతుంది. 20వ తేదీ అర్ధరాత్రి ఆ గంధమును తాసిల్దార్ కార్యాలయంలోని ఆవరణలో తీసుకువెళ్లి షా అలీ పైల్వాన్ మత పెద్దలకు అందజేస్తారు. మత పెద్దలు కావాలి చేసుకుంటూ గంధమును తీసుకువెళ్లి చిన్న దర్గా లో నమాజు అనంతరం, పెద్ద దర్గా అయినా షా అలీ ఫైల్ మాన్ దర్గాకు తీసుకువెళ్లి అక్కడ ప్రత్యేక ముగిస్తారు. అనంతరం మరుసటి రోజు చిన్న దర్గాలో చిన్న పైల్వాన్ ఊర్సు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. 22వ తేదీ షా అలీ పైల్వాన్ పెద్ద గొడుసును అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తులతో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ప్రజలు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారు. పెద్ద వరుసకు మొక్కుబడి పెట్టుకున్న వివిధ కులాలకు చెందిన ప్రజలు పొలావును పెద్దపెద్ద ఆండలతో తీసుకువెళ్తారు. అనంతరం మరుసటి రోజు మహిళల ఉర్సు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ మూడు రోజులపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దాదాపు 100 మంది పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇద్దరు సిఐలు, పదిమంది ఎస్ఐలు,పదిమంది ఏ ఎస్ ఐ లు,పదిమంది లేడి కానిస్టేబుల్, 68 మంది పోలీస్ బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని అలంపూర్ ఎస్పి వెంకటస్వామి తెలిపారు. తాసిల్దార్ మంజుల ఎస్ఐ వెంకటస్వామి మునిసిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ఏర్పాట్లను పరిశీలించారు.

బాల్య వివాహాలు లేని

గ్రామాలుగా మార్చాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట, మే 19 ప్రభాతవార్త : నారాయణపేట మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని ఐసిడిఎస్, ఐసిపిఎస్, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాల ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి జిల్లాలో బాల్యవివాహాలు లేని గ్రామాలుగా మార్చాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం రోజు జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్, (ఇంచార్జ్ డీడబ్ల్యుఓ) సంచిత్ గ్యాంగ్వర్ శాఖా పరంగా బాల్య వివాహాల నివారణకు చేపట్టిన చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి సమావేశంలో క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ గ్రామాలు, మండలాల వారిగా సమావేశాలు నిర్వహింపజేసి బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో బడి బయట బాలికలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి వారి వివరాలతో కూడిన జాబితాను తయారు చేయాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన బాలిక మండలి కమిటీల సమావేశాలను ఎజెండాతో నిర్వహించాలన్నారు. మండల స్థాయిలో సంబంధిత తహసిల్దార్లు, సిడిపిఓలు అలాగే గ్రామస్థాయిలో అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి సూపర్‌వైజర్లు పంచాయతీ కార్యదర్శుల సహకారం తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇకపై జరిగే పెళ్లిలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకునేలా అవగాహన కల్పించాలని, ఆధార్ కేంద్రాలలో వయస్సు పెంచి ఆధార్‌కార్డు జారీ చేయకుండా ఆధార్ కేంద్రాల నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేస్తామని అన్నారు. బాల్య వివాహాలను ఆపేందుకు వెళ్ళే సమయంలో పోలీసుల సహకారం తీసుకోవాలని సూచించారు. సమావేశంలో చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా సమన్వయ కర్త నర్సిములు 2024లో మొత్తం 36 బాల్య వివాహాలను జరగకుండా నివారించామని, 10 బాల్య వివాహాలకు సంబంధించి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించడం జరిగిందని, అలాగే 2025లో ఇప్పటి వరకు 24 బాల్య వివాహాలను ఆపామని, 3 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, డీ అర్డిఓ మొగులప్ప, డిపిఓ సుధాకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జయ చంద్రమోహన్, సిడబ్ల్యుసీ ఛైర్మెన్ అశోక్ కుమార్, ఇంచార్జ్ డిసిపిఓ తిరుపతయ్య డీపీవో బిక్షపతి, అన్ని మండలాల తహసీల్దార్లు, సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

సాయుధ దళాలకు రూ.లక్ష విరాళం

కలెక్టర్‌కు చెక్కు అందజేసిన లిటిల్ స్కాలర్ పాఠశాల యాజమాన్యం

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 19 ప్రభాతవార్త: నిరంతరం దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించి, కుటుంబాలకు దూరంగా ఉంటూ సేవ లందిస్తున్న మన సాయుధ దళాలకు లిటిల్ స్కాలర్ స్కూల్ కరెస్పాండెంట్ జలజం అరుంధతి రాయ్ లక్ష రూపాయలు చెక్కును మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ద్వారా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్‌కు అందచేశారు. జిల్లా కలెక్టర్ లిటిల్ స్కాలర్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో లిటిల్ స్కాలర్ ప్రిన్సిపాల్ వేణు గోపాల్, లిటిల్ స్కాలర్ సిబ్బంది వినోద్, మునీర్, అరున్ కుమార్ పాల్గొన్నారు.

కలెక్టరుకు చెక్కు అందజేస్తున్న పాఠశాల యాజమాన్యం

జాతీయ రక్షణ నిధికి విరాళం..

గద్వాల, మే 19,ప్రభాతవార్త: జాతీయ రక్షణ నిధికి విరాళంగా లక్ష రూపాయలు అందజేసిన గోరంట్ల లక్ష్మి కాంతా రెడ్డి ని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అభినందించారు.సోమవారం కలెక్టర్ ఐడీఓసీ సమావేశం హాల్ నందు వడ్డేపల్లి మండలం కోయిలదిన్నె గ్రామానికి చెందిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి రైతు,విశ్రాంత ఉపాధ్యాయులుగా, సమాజ సేవకు అంకితమై, అపారమైన దేశ భక్తిని ప్రదర్శించారు.రైతు భరోసా పథకం ద్వారా తన బ్యాంకు ఖాతాలో జమైన రూ. 1,00,000ను జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేసి, దేశ రక్షణ కోసం నిరంతరం సాహసంగా సేవలందిస్తున్న భారత సాయుధ దళాల పట్ల తన గాఢమైన గౌరవాన్ని,సేవా భావాన్ని గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి ప్రదర్శించారు.సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని ఇతరులకు చేరువ చేయడం గొప్ప ఉదాహరణ. లక్ష్మీకాంతారెడ్డి గారి సేవా స్ఫూర్తి అందరికీ ప్రేరణగా నిలవాలని అన్నారు.

జిల్లా కలెక్టర్‌కు చెక్కుని అందిస్తున్న లక్ష్మికాంత్ రెడ్డి

బీరప్ప ఉత్సవాల సేవలో మాజీ ఎమ్మెల్యే

మక్తల్ టౌన్, మే 19 ప్రభాతవార్త: మక్తల్ మండలం పరిధిలోని సంగంబండ గ్రామంలో సోమవారము నిర్వహించిన బీరప్ప స్వామి బండారు కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారిని ఘనంగా శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు పెద్దలు కొత్త శ్రీనివాస్ గుప్తా, పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న హనుమంతు సంగంబండ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యారెడ్డి, శంకర్ రెడ్డి, కురువసంఘం నాయకులు ఎల్లలింగ హనుమంతు, బాలప్ప, లింగప్ప, ఎల్ల లింగం, నర్సప్ప, బీరప్ప తదితరులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

ధన్వాడ, మే 19 ప్రభాతవార్త : ఈనెల 15నుండి 18 వరకు జనగాం జిల్లాలో జరిగిన 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్‌పోటీలలో మరియు 4వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫాస్ట్ 5నెట్‌బాల్ పోటీలలో నారాయణపేటజిల్లాకు ప్రాతినిధ్యం వహించిన స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలోని నెట్ బాల్ అకాడమీకి చెందిన సతీష్, శివ, సిద్దు, అరవింద్, వంశీచంద్, హరీష్, శ్రీనివాస్, ఏడుగురు మొదటి బహుమతి బంగారు పతకం సాధించారు. అదేవిధంగా నాగర్‌కర్నూలు జిల్లా మిక్స్డ్ నెట్‌బాల్ జట్టు ప్రాతినిధ్యం వహించిన అశోక్, చరణ్, అరుణ్, బాలరాజ్, రాకేష్, బాలకృష్ణ, ఆరుగురికి మూడో బహుమతి బ్రాంజ్ మెడల్ సంపాదించారని కోచ్ ఫిజికల్ డైరెక్టర్ డా.రామ్మోహన్ గౌడ్ తెలిపారు.ఈవిజయం పట్ల కొండాపూర్ గిరిజనగురుకులం ప్రిన్సిపాల్ రాజారాం,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్య నాయక్, పిఈటి ఆంజనేయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మెడల్స్ సాధించిన విద్యార్థులు

సమ్మెను జయప్రదం చేయాలంటూ వినతి

ఆత్మకూర్ , మే 19,ప్రభాతవార్త : ఈనెల 20న దేశవ్యాప్తంగా జరగనున్న కార్మికుల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సోమవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని రిసోర్స్ పర్సన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ మరియు కాంటాక్ట్ పద్ధతిలోని నియమించిన కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా తమకు జాతీయ సెలవులు మరియు మిగతా విషయాలకు సంబంధించి వేతనంతో కూడిన పని దినాలుగా గుర్తించి తమ ఉద్యోగ భద్రతకు రక్షణ చర్యలు చేపట్టాలని వారు సూచించారు దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

సర్వే నెంబరు 527లోని 38ఎకరాల్ని కాపాడండి

భూత్పూర్,మే 19,ప్రభాతవార్త : భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు సిద్దయ్యపల్లి శివారులోని నల్లగుట్టతండా,రాందాస్‌తండా పరిసర ప్రాంతాల్లో సర్వేనెంబరు 86ఎకరాలలో 48ఎకరాలను కొందరికి పట్టాలిచ్చారు.మిగిలిన 38ఎకరాలను ఈ ప్రాంతవాసులకు కాకుండా స్థానికేతరులకు కేటాయించేందుకు కొందరు ప్రజాప్రతినిధులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.ఇట్టి భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని సిద్దయ్యపల్లి,నల్లగుట్టతండా,రాందాస్‌తండా వాసులు కొందరు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదుల పరిష్కార దినం సందర్భంగా గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఐఏఎస్‌కు వినతిపత్రం సమర్పించారు. సర్వే నెంబరు 527లోని ఇదివరకే 48ఎకరాలను గతంలో పట్టాలిచ్చి పంచిపెట్టారు.మిగిలిన 38ఎకరాలను ఇతర మండల ప్రాంతాల్లో నివాసముంటే స్థానికేతరులకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని వారు సోమవారం జిల్లా కలెక్టర్‌కిచ్చిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు.ఈ మిగులు భూమిని అన్యులకు ధారాదత్తం చేయకుండా ఇందులో ప్రజా ప్రయోజనాలకవసరమయ్యే స్కూల్స్,కళాశాలలు,ఆసుపత్రులు,వసతిగృహాల భవనాలు నిర్మిస్తే స్థానికులతో పాటు భూత్పూర్ రూరల్,పట్టణ ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని స్థానికులు జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి (జీఎంఆర్),ఎంపి డీకే అరుణలు జోక్యం చేసుకుని భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుని,ప్రజలకవసరమయ్యే స్కూల్స్,కళాశాల,హాస్టల్ బిల్డింగ్ నిర్యాణాలకు ఆదేశాలు జారీ చేయాలని సిద్దయ్యపల్లి,నల్లగుట్టతండా,రాందాస్‌తండావాసులు కోరుతున్నారు.

రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

ధన్వాడ, మే 19 ప్రభాతవార్త : మండల రైతులకు 2025 వానాకాలానికి గాను జీలుగ విత్తనాలు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నందు అందుబాటులో ఉన్నాయి. జీలుగు విత్తనాలు 30 కిలోల 50% సబ్సిడీతో రైతులకు రూ.2138 ఇస్తున్నామని 30 కిలోల బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుంది. రైతు సోదరులు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకువచ్చి జీలుగ విత్తనాలు తీసుకోవాలని కోరారు. 1 బస్తా (30కేజీలు) ఉంటుంది 2.5 ఎకరాలకు వస్తుంది ఒక రైతుకు అధికముగా 2 బస్తాలు మాత్రమే ఇవ్వబడతాయని ధన్వాడ వ్యవసాయ అధికారి తెలిపారు.

క్రీడలతోనే జాతీయ సమైక్యత భావన సాధ్యం

వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చైర్మన్ గంగనమోని కిరణ్ ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీల్లో గెలుపొందిన టీంకు రూ.50 వేలు, ట్రోఫీ అందజేత

బిజినేపల్లి, మే 19 ప్రభాతవార్త: క్రీడలతోనే యువతలో జాతీయ సమైక్యత భావన సాధ్యమవుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వారం రోజుల పాటు 40 జట్లతో నిర్వహించిన ఉమ్మడి పాలమూరు జిల్లా క్రికెట్ పోటీల్లో సోమవారం గెలుపొందిన జట్ల క్రీడాకారులకు నగదు, ట్రోఫీలను అందజేసి మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులను యువత నైపుణ్యాభివృద్ధికి, అభ్యున్నతికి కాకుండా చెడుకు ఎక్కువగా వినియోగిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్ల వాడకం విపరీతం కావడంతో శారీరక, మానసిక శ్రమ లేకపోవడంతో ఆరోగ్య సమస్యలతో పాటు మానసిక వికాసం కుంటుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు విధిగా విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందుతాయన్నారు. శత్రు దేశాల నుంచి ఎలాంటి ముప్పు ఎదురైనా యువత సిద్ధంగా ఉండాలని కోరారు.

క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్టుకు ట్రోఫీ, నగదు అందజేస్తున్న జిల్లా మార్కెట్ చైర్మన్ గంగనమోని కిరణ్

క్రీడల్లో గెలుపొందిన జట్టుల జట్లుకు రూ.50 వేల నగదు. ట్రోఫీ, మెడల్స్ అందజేశారు.అలాగే రన్నర్ జట్లు గుమ్మకొండ టీంకు రూ.25వేల నగదు, ట్రోఫీ, మెడల్స్, బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ద సీరిస్ వంటి ఇతర ప్రోత్సహక బహుమతులను అందజేశారు. వారం రోజుల పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టోర్నమెంటును విజయవంతంగా నిర్వహించిన నిర్వహకులు, నరేందర్ గౌడ్, అజీమ్, ఉర్కొండ రఘుబాబు, అనిల్ గౌడ్, నవీన్, బొడ్డు ఈశ్వర్, శివలను అభినందించారు. బహుమతులు అందజేసిన వారిలో జిల్లా మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ మూడవత్ రాము నాయక్, వేముల సత్యం, సత్యశీల సాగర్, పర్వతాలు తదితరులు ఉన్నారు.

ప్రజల రక్షణ,శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

గద్వాల, మే 19,ప్రభాతవార్త: ప్రజల రక్షణ, శాంతి భద్రతలకు సంబందించిన ఫిర్యాదుల పై ఎప్పటికప్పుడు సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారుల నుండి 13 అర్జీలను జిల్లా ఎస్పీ ఆలంపూర్ , గద్వాల్ సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆయా ఫిర్యాదులకు సంబంధించి తీసుకున్నా చర్యలను సర్కిల్ అధికారులను అడిగి తెలుసుకోవడం తో పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లతో ఫోన్ లో మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి, అమాయక ప్రజలను చీటింగ్ చేసే వారిపై, దౌర్జన్యాలకు పాల్పడే వారిపై,భూ కబ్జాలు చేసే వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలని, మహిళల భద్రతకు సంబంధించి మహిళలను వేదింపులు, దుర్భాషలా డటం, బెదిరింపులపై సత్వరం స్పందించడంతో పాటు భాద్యులపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులు, భార్యాభర్తల మధ్య కుటుంభ సమస్యలను సునితమైనవిగా భావించి ప్రతి శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డి.ఎస్పీ కార్యాలయ ఆవరణలో నిర్వహించే కౌన్సిలింగ్ కు పంపి అవగాహన కల్పించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సివిల్ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు పోలీస్ స్టేషన్ లలో స్వీకరించబడవు అనే విషయాన్ని పిర్యాదు దారులు గ్రహించాలన్నారు. వాటిని కోర్టులలో పరిష్కర్నించుకోవాలన్నారు.సోమవారం వచ్చిన పిర్యాదులు భూ వివాదాలకు సంబంధించి 06 ఫిర్యాదులు, భర్త వేధింపులకు సంబందించి 01 పిర్యాదు, గొడవలకు సంబంధించి 02 పిర్యాదులు, ప్లాట్స్ కబ్జా, భూమీ కబ్జా, ప్లాట్ పై ఇతరులు లోన్ తీసుకోవటం గురించి 03 పిర్యాదులు, ఇతర అంశాలకు సంబంధించి 01పిర్యాదు రావడం జరిగిందన్నారు.

ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్ రావు

దువాసి పల్లి గ్రామాన్ని కొత్త గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి

ఇటిక్యాల, మే 19 ప్రభాతవార్త : మండల పరిధిలోని దువాసిపల్లి గ్రామంలో 300 ఇండ్లు 1200 మంది జనాభా ఉన్నారని ఈ గ్రామాన్ని కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేలా చూడాలని సోమవారం ప్రజావాణిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు హుస్సేన్ ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇన్నేళ్లపాటు గ్రామానికి చెందిన ఓటర్లు ఎన్నికల్లో పాల్గొని ఓట్లు వేయాలంటే 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న సాసనూలు గ్రామానికి వెళ్లాలని ఇందుకు వృద్ధులు, వికలాంగులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అంతేకాక చాలామంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోలేక గ్రామంలోనే ఉండిపోతున్నారని అలాగే రాజకీయ ప్రభావం వల్ల మా గ్రామ ఓటర్ల మీద దాడులు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అందుకు మేము ప్రజాస్వామ్య బద్ధంగా స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 500 జనాభా కలిగి ఉంటే కొత్త గ్రామపంచాయతీని ఏర్పాటు చేసే అవకాశం ఉందని కానీ గ్రామంలో 1200 మంది జనాభా ఉన్నారని గ్రామపంచాయతీ కొరకు గ్రామస్థులం ఏకమై తీర్మానం చేసుకున్నామని అందుకు గ్రామస్తులమందరం చర్చించుకుని కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని గ్రామసభ తీర్మానం అలాగే గ్రామస్తుల విన్నపం మేరకు దువాసి పల్లి గ్రామాన్ని కొత్త గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులందరూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు..

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న గ్రామస్తులు

తగ్గించిన కాటన్ సీడ్ ప్యాకెట్ ధర పెంచాలి

అకాల వర్షానికి నష్టపోయిన ధాన్యం రైతులను అదుకోవాలి. గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, బాసు హనుమంతు నాయుడు

గద్వాల,మే 19,ప్రభాతవార్త: కాటన్ సీడ్ పాకెట్ ధర కేటాంపులో వివిధ సీడ్ కంపెనీల యజనులు, ఆర్గనైజర్లు గందరగోళం సృటిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ గద్వాలఇంచార్జి హన్మంత్‌నాయుడు అన్నారు.ఈమోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి దాంట్లో రైతులను మోసం చేస్తుందన్నారు. సోమవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి, బాసు హనుమంతు నాయుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో పత్తి సాగు కోసం సిద్ధమైన రైతులకు ప్యాకెట్ కు 50 రూపాయల తగ్గిస్తే రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. అన్ని కంపెనీలు సమానంగా జీఎమ్మెస్ వెరైటీకి 500 రూపాయలు కన్వెన్షన్ వెరైటీకి 600 రూపాయలు ప్యాకెట్‌కి ఇవ్వాలని బాసు హనుమంతునాయుడు డిమాండ్ చేశారు.కాటన్ సీడ్ ప్యాకెట్ ధర విషయంలో రైతులలో ఆర్గనైజర్లు గందరగోళం సృష్టిస్తున్నారని అయన మండిపడ్డారు.ఈ విషయంలో కంపెనీలు ప్రతిసారి ఇలా ప్రవర్తించటం సరికాదని,కంపెనీలని ఆర్గనైజర్లని ఒక విజ్ఞప్తి చేస్తూ మీరు ఒకరికొకరు సమన్వయం చేసుకొని రైతుకి ప్యాకెట్ కి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.నడిగడ్డలో రైతులు ఇంత పెద్ద ఎత్తున సీడ్ కాటన్ పండిస్తుంటే,వారు పండించిన సీడు పత్తితోనే ఆర్గనైజర్లు లబ్ధి పొందుతుంటే,రైతుల కష్టం దోచుకోకుండా మంచి ధర కల్పించి రైతులకి అండగా ఉండాలని సీడ్ కంపెనీలకు,ఆర్గనైజర్లకు బాసు హనుమంతు నాయుడు సూచించారు. అలాగే, నిన్న కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గ పరిధిలోని ఐకెపి సెంటర్లు వద్ద పెద్ద ఎత్తున ధాన్యం తడిసి ముద్దాయిందని,వెంటనే రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చక్ర దర్ రావు,మోనేష్,డి. శేఖర్నాయుడు,బీచుపల్లి,వెంకటేష్ నాయుడు,గంజిపేట రాజు,కొళాయిభాస్కర్,కంగారుతిమ్మప్ప,అంజి,మునిమోర్య,రాముడు,గోవిందు,కృష్ణరెడ్డి,గంగాధర్,శ్రీనివాసులు,రోల్లి కృష్ణ, ప్రహ్లాద్,నరసింహులు,ఆంజనేయులు,రాజు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న హన్మంత్ నాయుడు

పాలాలున్న ప్రతి రైతు ఫార్మ రిజిస్టర్ చేయించుకోవాలి

గద్వాల, మే 19,ప్రభాతవార్త: కేటి దొడ్డి మండలం చింతలకుంట రైతు వేదిక వద్ద కేంద్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు పంట పొలాల కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్టర్ చేయించుకోవాలని ఏఈఓ,వ్యవసాయ విస్తరణాధికారి భరత్ సింహా రైతు సోదరులకు సూచించడం జరిగింది. ముఖ్యంగా ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనగా కేంద్ర ప్రభుత్వం పథకాలకు అమలకు ఆధార్ కార్డు తరహాలో రైతులకు 11అంకెలతో విశిష్ట రైతు గుర్తింపు కార్డులను కేటాయించేందుకు తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. భూమి కలిగిన ప్రతి రైతు కూడా ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి ముఖ్యంగా ఈకేంద్రప్రభుత్వ పథకలు అయినటువంటి పీఎం కిసాన్ 2000/ రూపాయలు, పంట బీమా, వ్యవసాయ పరికరాలకు, యంత్రాలు అంతేకాకుండా ఎరువులు అందించడంలో ఈ ఫార్మా రిజిస్టర్ గుర్తింపు కార్డు ఉపయోగపడుతుందని రైతులకు ఏఈఓ తెలియజేశారు. ముఖ్యంగా పీఎం కిసాన్ పథకానికి సంబంధించి తదుపరి విడత నిధులు విడుదలకు ఫార్మర్ రిజిస్ట్రే ప్రమాణికంతీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు దారి చేయడం జరిగిందని రైతులకు తెలియపరిచారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించేటువంటి రైతుబంధు, రైతు బీమాకు ఎలాంటి సంబంధం లేదన్నారు ఈ ఫార్మా రిజిస్టర్ కొరకై తప్పనిసరిగా భూమి కలిగిన పాసుబుక్, ఆధార్ కార్డు,ఆధార్ కార్డుకు ఏ మొబైల్ నెంబర్ లింక్ ఉందో పైన తెలుపబడింది తీసుకొని వచ్చి వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద చేయించుకోవాలని రైతులకు తెలియపరచడం జరిగింది. వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ సింహా,గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతులకు వివరిస్తున్న ఏఈఓ భరత్ కుమార్

విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన

పెబ్బేరు,మే19 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం వై శాఖాపూర్ గ్రామంలో రైతు వేదిక నందు సోమవారం రోజు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతులకు వానకాలం సీజన్ నందు విత్తనాల కొనుగోలు,పంట మార్పిడి,ఎరువుల యాజమాన్యం,యాంత్రీకరణ,వేరుశనగ మినుము పంట సాగు యాజమాన్య పద్ధతులు వరి పంట యాజమాన్య పద్ధతులు తెలపడం జరిగింది. ఆయిల్ పామ్ పంట సాగు లాభాల గురించి తెల పడం జరిగింది. అలాగే పశువుల గొర్రెల పెంపకం గురించి తెలపడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో శాస్త్రవేత్తలు నాగిరెడ్డి,విజయలక్ష్మి, అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ మున్నా, పశు వైద్యాధికారి విజయ్ కుమార్, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి చక్రవర్తి, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ జక్కుల ఆంజనేయులు, బాలచందర్ రెడ్డి, కృష్ణ, క్లస్టర్ శాకాపూర్ రాంపూర్, రామమ్మ పేట,తోమ్మలపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

శ్రీ శ్రీ వీరప్పయ్య దేవస్థానంలో అన్న ప్రసాదం

దేవరకద్ర,మే 19 ప్రభాతవార్త : దేవరకద్ర మండల కేంద్రంలో శ్రీ వీరప్పయ్య దేవస్థానంలో సోమవారం నాడు ఉచిత అన్న ప్రసాద కార్యక్రమాన్ని మండల కేంద్రానికి చెందిన అన్నప్రసాద దాతలు ఎం.రమేష్ కుమార్‌తో పాటు అక్షయ దంపతులు భక్తులకు ఒక పూట భోజనం చేయడంతో చుట్టుపక్కల ప్రజలందరూ కూడా అన్నదానంలో పాల్గొన్నారు. అన్నదానం చేసిన వారికి దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి కమిటీ సభ్యులు కూడా అర్చకులు వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నార్లనుకుంట మాజీ సర్పంచ్ రామాంజనేయులు

సీఎంఆర్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

దేవరకద్ర, మే 19 ప్రభాతవార్త: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని అర్హులు పేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ రామాంజనేయులు అన్నారు. దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నాడు నార్లనుకుంట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు లక్ష్మిదేవమ్మ రామ్‌రెడ్డి కుటుంబ సభ్యులకు రూ.20వేల చెక్కును అందజేశారు. అదే గ్రామానికి చెందిన అబ్దుల్‌కు రూ.13వేల చెక్కును రామాంజనేయులు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంగాలలో శ్రీ హనుమాన్ జయంతి

గద్వాల,మే19, ప్రభాతవార్త:గద్వాల మండల పరిధిలోని సంగాల గ్రామంలో ఈ నెల 22న శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త, బీజేపీ నాయకులు సంగాల అయ్యపు రెడ్డి, పూజారి శ్రీపతచారిలు తెలిపారు.ఈఉత్సవాలలో శ్రీరఘవేంద్రస్వామి మఠం వేదపండితులు పాల్గొని స్వామి వారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలగే గో పూజ, నిర్మల విసర్జన, పంచామృతాభిషేకం, పవమాన హోమం, పూర్ణాహుతి, లక్ష పుష్పార్చన తదితర కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరుగుతున్నట్లు వారు తెలిపారు.

హాల్ టికెట్‌తో పాటు గుర్తింపు కార్డు తీసుకెళ్లాలి : వీసీ జిఎన్ శ్రీనివాస్

ఎన్టీఆర్ కళాశాలలో తనిఖీ నిర్వహిస్తున్న వీసీ శ్రీనివాస్

మహబూబ్‌నగర్ బ్యూరో,మే19 ప్రభాతవార్త: పాలమూరు యూనివర్సిటీ పరిధిలో నాలుగోవ రోజు డిగ్రీ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కాలేజీ, వాసవి డిగ్రీ కాలేజీలో ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చెయ్యాలని, హాల్ టికెట్‌తో పాటు ఒక గుర్తింపు కార్డుతో అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మక్తల్ టౌన్, మే 19 ప్రభాతవార్త: మక్తల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్ర

అభయుడి సన్నిధిలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు

■ స్వామి వారి ఆశీస్సులు, అనుగ్రహం పొందిన సీఎం రేవంత్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

సీఎంకు గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు

సీఎంను సన్మానిస్తున్న ఆలయ అర్చకులు

ఆలయ సన్నిధిలో రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి

వంగూరు, మే19 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా పర్యట నలో భాగంగా ముఖ్యమంత్రి సొంత గ్రామమైన కొండా రెడ్డిపల్లిలో తన సొంత నిధులు రూ.3కోట్లు వెచ్చించి పునర్ నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య మంత్రి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రం, రైతులు సుభిక్షంగా ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి రాష్ట్రఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖల మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి, వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ, రవాణా శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ పంచాయతీరాజ్ గ్రామీ ణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమశాఖ మంత్రి తనాసరి అనసూయ (సీతక్క), ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి శ్రీధర్‌బాబు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఉమ్మడి మహబూబ్‌గర్ జిల్లా వివిధ నియోజకవర్గాల శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు. సీఎం స్వగ్రామానికి రావడంతో గ్రామస్తులు, అభిమానులు గజామాలతో ఘనంగా స్వాగతం పలికారు.

సీఎం రేవంత్‌రెడ్డితో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు

సీఎం రేవంత్‌రెడ్డితో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా వార్త దినపత్రిక స్టాఫర్ బచ్చు రామకృష్ణ

వంగూరు, మే 19 ప్రభాతవార్త: గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించి సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామానికి విచ్చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డిని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా వార్త దినపత్రిక స్టాఫర్ బచ్చు రామకృష్ణ, వంగూరు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మెడిశెట్టి సురేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా కొద్దిసేపు ముచ్చటించారు.

మహిళలను వేధిస్తే చట్టప్రకారం చర్యలు

అవగాహన కల్పిస్తున్న షీ టీం పోలీసులు

నారాయణపేట టౌన్, మే 19 ప్రభాతవార్త: మహిళలను వెలిసే చట్టపరంగా చర్యలు తప్పవని షీ టీం పోలీసులు చిన్నయ్య, బాలరాజు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట మండలం కొల్లంపల్లి దర్గా వద్ద ప్రజలకు షి టీమ్ పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలను, చిన్నపిల్లలను వేధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు చెన్నయ్య, బాలరాజులు మాట్లాడుతూమహిళలకు షిటీమ్ పోలీసులు అండగా ఉంటారని మహిళలను, విద్యార్థులను, బాలికలను ఎవరైనా వేధించిన, శారీరకంగా మానసికంగా బాధపెట్టిన, ధైర్యంగా షిటీమ్ పోలీసులకు ఫోన్ నెంబర్ 8712670398కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం వేధించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షీ టీం పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య యాజమాన్యంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సిబ్బంది

గద్వాల శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న సిబ్బంది

గద్వాల, మే 19,ప్రభాతవార్త : శ్రీ చైతన్య హైస్కూల్ సిబ్బందికీ 2025 ఏప్రిల్ నెల జీతం ఇవ్వకుండా సిబ్బందినీ వేధిస్తున్న శ్రీ చైతన్య హైస్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకుని, సిబ్బందికి తగిన న్యాయం చేయాలని సోమవారం ప్రజావాణిలో సిబ్బంది జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. శ్రీచైతన్య హైస్కూల్,గద్వాల్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై "టాక్సిక్ వర్క్ కల్చర్, అడ్మిషన్ ఒత్తిడి, ఆదివారాలు, ప్రభుత్వ సెలవులలో కూడా పని చేయించుకొని నేటి వరకు శ్రీ చైతన్య హైస్కూల్ యాజమాన్యం, ఏజీఎం భాస్కర్‌రెడ్డిసిబ్బందిపై అసభ్యకరమైన దుర్భాషలాడినట్లు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.2024-2025 విద్యా సంవత్సరంలో ఏప్రిల్ నెలకు సంబంధించిన జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్యను పరిష్కరించి వీలైనంత త్వరగా జీతాన్ని విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నేడు జరిగిన ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

■ బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్

నారాయణపేట టౌన్, మే 19 ప్రభాతవార్త: బీసీ రిజర్వేషన్లు పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశానికి జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బీసీజాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడుతూ బీసీలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం ఆలోచిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరిం చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకుఅనుకూలంగా మాట్లాడుతూనే నామినేటెడ్ పోస్టులలో బీసీలకు స్థానం కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. సమాచార హక్కుచట్టంకమిషనర్ల నియామకంలో బీసీలకు చోటు కల్పించకుండా బీసీలను దగాచేశారని మండిపడ్డారు. అనంతరం బీసీ జాగృతి సేన నారాయణ పేట్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎడ్ల కుర్మయ్య నియోజకవర్గం అధ్యక్షులుగా బొడ్డు గణేష్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా గూని అశోక్‌యాదవ్, నారాయణ పేట్ మండల అధ్యక్షులుగా నరేష్, మండల ప్రధాన కార్యదర్శిగా వడ్డె లక్ష్మన్న, డామరగిద్ద మండల అధ్యక్షులుగా బోయిని గజలప్ప, మద్దూరు మండల అధ్యక్షు లుగా వెంకటప్పలను నియమిస్తూ నియామకపత్రం అందజేసిన బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య, నియోజకవర్గం అధ్యక్షులు మహేష్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు

ధాన్యాన్ని మిల్లులలో వేగంగా దించుకునేలా చర్యలు తీసుకోవాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

మిల్లర్ అసోసియేషన్, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

వనపర్తి టౌన్, మే19 ప్రభాతవార్త: జిల్లాలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుల వద్ద ఎక్కువ సమయం నిలపకుండా వేగంగా దించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లుతో కలిసి రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులతో, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మిల్లులు,గోడౌన్లకు తరలించేందుకు ట్రాన్స్‌పోర్టేషన్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లుల వద్ద ఒక రోజుకు మించి ఎక్కువ నిలపవద్దని వేగంగా దించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మిల్లులో ధాన్యం దించుకోవడానికి కావలసిన లేబర్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తేమ, తాలు పేరుతో తరుగు పేరు చెప్పి రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని మిల్లర్లకు సూచించారు. రైతులకు వేగంగా నగదు జమ అయ్యేవిధంగా అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం కావాలన్నారు. ట్రాన్స్పోర్టర్లు సైతం టెండర్‌లో ప్రతిపాదించిన విధంగా లారీలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. లారీల సంఖ్యను పెంచాలని సూచించారు. అందుకు విరుద్ధంగా వాహనాలు బయట తిరిగితే చర్యలు తీసుకోవాలని డీటీవోకు ఆదేశించారు. లేబర్ సమస్య విషయంలో జిల్లా లేబర్ అధికారిని సంప్రదించి పరిష్కారం అయ్యే విధంగా ముందుకెళ్లాలన్నారు. మిల్లర్లు తమ సొంత వాహనాలుఉంటే ధాన్యం ట్రాన్స్‌పోర్టుకు వినియోగించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పౌరసరఫరాల డిఎం జగన్‌మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందునాయక్, మార్కెటింగ్‌అధికారి, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మంత్రి ఆదేశాలనే విస్మరిస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు

■ తరుగు పేరుతో రైతులకు కుచ్చుటోపి పెడుతున్న మిల్లర్లు
■ రైతులను ఇబ్బంది పెడితే సహించం
■ బీసీ పొలిటికల్ జేఏసీస్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

మాట్లాడుతున్న బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్

వనపర్తి క్రైమ్, మే19 ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలను సివిల్ సప్లయ్ అధికారులు విస్మరిస్తున్నారని, రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆడిషనల్ కలెక్టరును కలిసి మిల్లర్లు చేస్తున్న దోపిడిపై వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైస్ మిల్లర్ల ఆగడాలు అధికమయ్యాయని, ఇటీవల మంత్రి జూపల్లి కృష్ణారావు వరిధాన్యం కొనుగోలుపై జిల్లా స్థాయి అధికారులతో జరిపిన సమీక్ష సమావేశాన్ని సైతం మిల్లర్లు బేఖాతర్ చేశారని మండిపడ్డారు. మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష చేసిన తర్వాత కూడా మిల్లర్లు రైతులను తరుగు పేరుతో మోసం చేస్తున్నారంటే వారికి సివిల్ సప్లయ్ అధికారులఅండదండలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. చిట్యాల గ్రామానికి చెందిన మాల బాలస్వామి అనే రైతు తను పండించిన 872 బస్తాల వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని, కొనుగోలు చేసినప్పుడే రైతు నుండి తరుగు పేరుతో బస్తాకు 1200 గ్రాముల చొప్పున అధికంగా తూకంచేయడం జరిగిందన్నారు. కాని కేతేపల్లికి చెందిన మైరూన్ అనే రైస్ మిల్లు యజమానులు రైతుకు 835 బస్తాలకే లెక్క కట్టి, 37 బస్తాలు తగ్గించి రసీదు ఇవ్వడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. శ్రీలక్ష్మి రైస్ మిల్ యజమాని కూడా ఆరేపల్లికి చెందిన మహబూబ్ అనే రైతు వద్ద క్వింటాలుకు ఐదున్నర కేజీలు అధికంగా తరుగు తీశారన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఇవ్వాల్సిన ట్రక్ షీట్ ఇవ్వకుండా రైస్ మిల్లు దగ్గర ఇస్తున్నారని, ఈ విధమైన నిర్ణయాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేవిధంగా చాలా మిల్లర్లు నిబంధనలకు విరుద్ధంగా తరుగు తీస్తున్నారని దీనిపై సమగ్ర విచారణజరిపి మిల్లర్లపై తగిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి లోపాయికారిగా వత్తాసు పలుకుతున్న సివిల్ సప్లయ్ అధికారుల పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత రెండు రోజుల క్రితం మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ జరిపిన సమీక్ష సమావేశానికి కనీస విలువ చూపని మిల్లర్లపై ఏమి చర్యలు తీసుకుంటారో సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివిగౌడ్,పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్, ఉపాధ్యక్షుకు రేనట్ల మల్లేష్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కాని రమేష్,రవి నాయుడు, రైతులు చిట్యాల బాలస్వామి, ఆరేపల్లి మహబూబ్, రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి

సుందరయ్య ప్రజల కోసం అవిశ్రాంతంగా పోరాటం చేశారు : సిపిఎం నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి

పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణపేట టౌన్, మే19 ప్రభాతవార్త: కమ్యూనిస్టు యోధుడు ఆదర్శాలకు నిలువెత్తు రూపం చరిత్రాత్మక తెలంగాణ సాయుధ పోరాట సారధి, స్వాతంత్ర సమరయోధుడు నీతికి నిజాయితీకి నిలువెత్తు రూపం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరంకు ఎంతో ఆదర్శప్రాయం అని సిపిఎం నారాయణపేట జిల్లా కార్యదర్శి జి.వెంక ట్రామిరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం కామ్రేడ్ సుందరయ్య 40వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగించారు. పార్లమెంట్లో మొదటి ప్రతిపక్ష నేత పార్లమెంటుకు సైకిల్ మీద వెళ్లిన అతి సాధారణ జీవితాన్ని గడిపిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ప్రజల కోసం అవిశ్రాంతంగా పోరాటం చేశారని తెలిపారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి కార్మిక రైతు వ్యవసాయ కూలీల కోసం పోరాటం చేశారన్నారు.1930 సంవత్సరంలో అంతరానితనానికి వ్యతిరేకంగా దళితులతో సహపంక్తి భోజనం ఏర్పాటు కోసం తన సొంత వారితో పంతం పట్టాడు. ఉమ్మడి బావిలో నీరు అందరు సొత్తని అన్ని కులాల హక్కు అని అన్ని కులాలు సమానమని సామాజిక సమానత్వం కోసం పోరాడారన్నారు. తన పేరులోని చివర ఉన్న రెడ్డిని తొలగించుకొని సుందరయ్యగా అందరివాడిగా వెలుగొందిన గొప్ప నేత అని తెలిపారు. పల్లె నుండి ఢిల్లీ దాకా ఎదిగి సిపిఎం జాతీయ కార్యదర్శిగా జవహర్‌లాల్ నెహ్రూ హాయంలో మితవాదం నుండి కమ్యూనిస్టు పార్టీని రక్షించి ప్రజల పక్షాననిలబడ్డరన్నారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించిన సుందరయ్య కార్మిక, కర్షక నిరుపేద ప్రజల జీవితాల బాగుకోసం ఎంతో శ్రమ పడ్డారు. ఎంపీగా ఎమ్మెల్యేగా పార్టీ జాతీయ కార్యదర్శిగా అనేక పదవులు అధిరోహించిన ఎలాంటి అవినీతి మరకలు లేని నేతగా తన సొంత ఆస్తిని ప్రజలకు పార్టీ కోసం అందజేసిన ధన్యజీవి అని కొనియాడారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కాశప్ప, నరహరి ,బొమ్మన్నాడు బల్ రామ్, పవన్ కుమార్ భాను ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగించాలి

గుంటిపల్లిలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రాజు

ఆత్మకూర్ మే19 ప్రభాతవార్త: దేశంలోని వ్యవసాయ కూలీల జీవితాలు మెరుగుపరచాలంటూ దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి జీవితాన్ని కూలీలకు అంకితం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగించాలని వనపర్తి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి పురస్కరించుకొని ఆత్మకూరు మండలంలోని గుంటుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ కూలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం కోసం వ్యవసాయ కూలీల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు సుందరయ్య తనకున్న వందలాది ఎకరాల భూములను పేదలకు పంచి వ్యవసాయ కూలీల జీవితాలను మెరుగుపరిచే విధంగా చేపట్టిన చర్యలను ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న ప్రభుత్వాలు ఆచరించకపోవడం విచారకరమన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగించేందుకు చీరలు తీసుకోవాలని లేనిపక్షంలో భవిష్యత్తులో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు నాంది పలుకుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి హామీ పథకం కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అందుబాటులో సబ్సిడీపై జీలుగ విత్తనాలు

◆ మండల వ్యవసాయ అధికారి మణిచందర్

నారాయణపేట టౌన్, మే19 ప్రభాతవార్త: సబ్సిడీపై ప్రభుత్వం రైతులకు అందజేసే విత్తనాల్లో భాగంగా జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి మణిచందర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ద్వారా 50% సబ్సిడీపై జీలుగ, పచ్చిరొట్టె,పైరు విత్తనాల ఆయా కేంద్రాలకు సరఫరా చేసిందన్నారు. కావల్సిన రైతులుసంబంధిత వ్యవసాయ కార్యాలయాన్ని సందర్శించలన్నారు. జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ బుక్,ఆధార్ కార్డు జిరాక్స్‌లతో ఆగ్రోరైతు సేవ కేంద్రాన్ని సందర్శించాలన్నారు.30 కేజీల జీలుగ విత్తనాల బస్తా 50% సబ్సిడీతోరూ.2137.50కు అందజేయడం జరుగుతుందన్నారు. మండల రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

టీబి రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ

పోషకాహార కిట్లను అందజేస్తున్న దృశ్యం

నవాబుపేట, మే19 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి)లో టిబి రోగులకు ఆరోగ్య అధికారులు సోమవారం,డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో పోషకాహారకిట్‌లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రవణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

22న శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాలు

గద్వాల, మే19, ప్రభాతవార్త: గద్వాల మండల పరిధిలోని సంగాల గ్రామంలో ఈ నెల 22న శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త, బీజేపీ నాయకులు సంగాల అయ్యపు రెడ్డి, పూజారి శ్రీపతచారి లు తెలిపారు. ఈ ఉత్సవాలలో శ్రీరఘవేంద్ర స్వామి మఠం వేదపండితులు పాల్గొని స్వామి వారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలగే గోపూజ, నిర్మల విసర్జన, పంచామృతాభిషేకం, పవమాన హోమం, పూర్ణాహుతి, లక్షపుష్పార్చన తదితర కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరుగుతున్నట్లు వారు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

దేవరకద్ర, మే19 ప్రభాతవార్త : దేవరకద్ర మండలం గద్దెగూడెం గ్రామంలో ఆదివారం సాయంత్రం అకాల వర్షం రావడంతో పశు వుల కాపరి ఉదయ్ కుమార్ పిడుగు పడడంతో వ్యవసాయ పొలం దగ్గరనే మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోనేటి అంజిరెడ్డి సోమవారం నాడు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులను తహసిల్దార్ కృష్ణయ్య ఎంపీడీవో శ్రీనివాసరావు సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డిఎంహెచ్‌ఓ జయచంద్ర మోహన్‌కు ఘన సన్మానం

నారాయణపేట, మే19 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో ఈఏంఆర్‌ఐ సంస్థ 108/102 అంబులెన్స్‌ల మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి నారాయణపేట జిల్లా డీఎంఎచ్‌ఓ జయచంద్ర మోహన్‌ను సోమవారం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రోగ్రామ్ మేనేజర్ జిల్లాలో ఉచిత సేవలు అందిస్తున్న 108/102 సేవలను గురించి వివరించారు. అంబులెన్స్‌లో ఉన్న పరికరాలు, మందుల గురించి వివరించడం జరిగింది. అత్యవసర సమయంలో ప్రజలు 108 కాల్ చేస్తే, తక్షణమే స్పందించి సేవలు అందిస్తామని, ఈ సందర్భంగా జిల్లా డీఎంఎచ్‌ఓజయచంద్ర మోహన్ ప్రజలకి 108/102 అంబులెన్స్‌ల ద్వారా మరింత మెరుగైన సేవలను అందించాలని పేర్కొన్నారు.

గుడుల నిర్మాణాలకు మూడు లక్షల రూపాయల విరాళం

సహకార సంఘం ఆధ్వర్యంలో విరాళాలు అందజేస్తున్న దృశ్యం

ఆత్మకూర్,మే19, ప్రభాతవార్త; మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో గ్రామ దేవతల గుడుల పునర్నిర్మాణాలకు గాను పట్టణానికి చెందిన మత్స్య కార్మిక సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజు గుడి నిర్వహకులు ఎం శ్రీధర్ గౌడ్ కు 3 లక్షల ఒక వంద 16 రూపాయల విరాళాన్ని అందజేశారు గత రెండు నెలలుగా పట్టణంలో గుడుల నిర్మాణాలకు విరాళాలు సేకరిస్తున్న నేపథ్యంలో పోచమ్మ గుడి మరియు కట్ట మైసమ్మ గుడుల పునర్నిమానాలకు గాను మత్స్య కార్మిక సహకార సంఘం ఆధ్వర్

గ్రంథాలయంలో మౌలిక వసతులు కరువు

◆ గ్రంథాలయాలలో వసతులు కల్పించాలని కలెక్టర్‌కు వినతి

గద్వాల, మే 19, ప్రభాతవార్త: గద్వాల జిల్లా గ్రంథాలయంలో మౌలిక వసతులు కల్పించాలని, పుస్తక పఠనం కోసం గ్రంథాలయానికి వచ్చే పాఠకులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో పిర్యాదు చేశారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులతో కలసి జిల్లా గ్రంథాలయలలో వున్న సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. తక్షణమే నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ బిల్డింగ్ ని త్వరితగతన పూర్తి చేసి పాఠకులకుఅందుబాటులోకి తీసుకురావాలని, జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఉన్న అటువంటి గ్రంథాలయాలను ఆధునికరించాలనీ వారు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రంథాలయలను పట్టించుకోకపోవడం అంటే విద్యాను నిర్లక్ష్యం చేయడమేనా అని ప్రశ్నించారు. తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని పల్లయ్య డిమాండ్ చేశారు.సమస్యలను పట్టించుకోకుండా జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ గ్రంథాలయంకు ఎప్పుడు వస్తాడో ఎప్పుడు పోతాడో కూడా తెల్వని పరిస్థితి వుందన్నారు. కూర్చోవడానికి కుర్చీలు సరిగా లేవనీ, స్థలం సరిపోవడం లేదనీ, ఫ్యాన్స్ లైట్స్ సరిగా లేకపోవడం వల్ల ఇబ్బందికరంగా ఉందన్నారు. ప్రక్కననే బాత్రూమ్స్ ఉండడం వలన దుర్వాసనచాలా తీవ్రంగా వస్తుందని, రోజు శుభ్రం చేయాకపోవడంతో అపరిశుభ్రతంగా ఉందన్నారు. గ్రంథాలయంలో కాంపిటేటివ్ ఎగ్జామ్స్కు ప్రిపేర్ అవడానికి సరైన బుక్స్ కాని, మంత్లీ మ్యాగజైన్స్ కాని లేవని,జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ ని తక్షణమే పూర్తి చేసి పాఠకులకు సంపూర్ణ వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరశురాముడు,చిన్న ఆంజనేయులు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం

◆ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే

గద్వాల, మే 19,ప్రభాతవార్త: సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్, వివిధ వార్డ్ లకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అందజేశారు. సీఎం సహాయం నిధి ద్వారా 21 మంది లబ్ధిదారుల5 లక్షల 55,000 వేలు రూపాయలు మంజూరు కావడం జరిగినదన్నారు. యం.డి.అబ్దుల్ హఫీజ్ కు చికిత్స నిమిత్తం60000 రూపాయలు, షేక్ పాషాకు చికిత్స నిమిత్తం 53,000 రూపాయల చెక్కును, రాజేశ్వరి కు చికిత్స నిమిత్తం 40000 రూపాయల చెక్కును, పుట్ట జయకు చికిత్స నిమిత్తం 40000 రూపాయల చెక్కును, కృష్ణవేణి కు,చికిత్స నిమిత్తం 38000 రూపాయల చెక్కును, ముస్తా రాములుకు చికిత్సనిమిత్తం 36000 రూపాయల చెక్కును, షేక్ అహ్మద్ కు చికిత్స నిమిత్తం 29,000 రూపాయల చెక్కును, సువర్తమ్మ కు చికిత్స నిమిత్తం 24000 రూపాయల చెక్కును, ఫర్వీన్ తనసుంకు చికిత్స నిమిత్తం 24000 రూపాయల చెక్కును, ముక్తార్ కు (చికిత్స) నిమిత్తం 22500 రూపాయల చెక్కును. కృష్ణ కు చికిత్స నిమిత్తం 21000 రూపాయల చెక్కును, జి . హేమలత ర్ర జి . శేషం కు చికిత్స నిమిత్తం 20,000 రూపాయల చెక్కును, జయమ్మ కు చికిత్స నిమిత్తం 19,500 రూపాయల చెక్కును, సాకర్ రేణుక కు చికిత్స నిమిత్తం 19,000 రూపాయల చెక్కును, ముక్తార్ కు (చికిత్స నిమిత్తం 16000 రూపాయల చెక్కును, జారినాబేగం కు చికిత్సనిమిత్తం 13500 రూపాయల చెక్కును, టి .నర్సింహులు కు చికిత్సనిమిత్తం 13000 రూపాయల చెక్కును, నర్సింహులు కు చికిత్స నిమిత్తం 12500 రూపాయల చెక్కునునిసార్ బేగంకు చికిత్స నిమిత్తం 12,000 రూపాయల చెక్కును. మహమ్మద్ యాస్ కు చికిత్సనిమిత్తం 10000 రూపాయల చెక్కును,జి .జయంతి సవరన్నకు చికిత్స నిమిత్తం 10000 రూపాయల చెక్కులను, ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ నరహరి శ్రీనివాసులు, శ్రీను, శ్రీమన్నారాయణ, రిజ్వాన్, సుధాకర్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్ , నాయకులు గంట రమేష్,రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, ఓం ప్రకాష్ బాలాజీ , కిరణ్, వీరేష్, పరశురాముడు దేవన్న, షాషా నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్

నారాయణపేట, మే 19 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో జిల్లాలోని అన్ని కేజీబీవి పాఠశాలల విద్యార్థినులకు ఈ నెల 5 నుంచి కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం సోమవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణ శిబిరాన్ని సందర్శించగా క్రాఫ్ట్, డ్రాయింగ్, గణితం, కంప్యూటర్, యోగా, నృత్యం, యంగ్ ఓరియంటెడ్ క్లబ్, లెర్నింగ్ కమిట్ మెంట్, కాన్జర్వేషన్, గ్రూప్ డిస్కషన్స్, మై లీడర్ షిప్‌లలో పొందిన శిక్షణను విద్యార్థినిలు కలెక్టర్ ముందు ప్రదర్శించి చూపించారు. అన్ని విభాగాలలో విద్యార్థినులు పొందిన శిక్షణ నైపుణ్యాలను చూసిన కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ 15 రోజులలో పొందిన శిక్షణ కంటే అదనంగా ఇంకా ఏం ఉంటే బాగుంటుందని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అందరూ చాలా శ్రద్ధతో చక్కగా శిక్షణ తీసుకున్నారని, శిక్షణ ముగించుకున్న వారంతా మళ్ళీ జూన్ 1న పాఠశాలలకు తొలిరోజే రావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ శ్వేత, అధికారులు యాదయ్య శెట్టి, పాఠశాల ఉపాధ్యాయినిలు, శిక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

పాలమూరులో ఆపరేషన్ సింధూర్ ర్యాలీ

◆ ఆపరేషన్ సింధూర్ ట్రైలర్ మాత్రమే : ఎంపీ డీకే అరుణ

◆ పాల్గొన్న మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి

మహబూబ్‌నగర్ సింధూర్ ర్యాలీలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ, శిల్పారెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 19, ప్రభాతవార్త: ఆపరేషన్ సింధూర్ పోరాటంలో సైనకులకు సంఫీ భావంగా పాలమూరులో మహిళలు కదం తొక్కారు. పెద్ద ఎత్తు ర్యాలీలో పాల్గొన్నారు. ఖబడ్దార్ పాకిస్తాన్ అంటూ హెచ్చరించారు. ఎంపీ డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఓల్డ్ లైబ్రరీ నుంచి క్లాక్ టవర్ వరకు ర్యాలీ అరుణమ్మ పిలుపు మేరకు ఉమ్మడి పాలమూరు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ఉపాధ్య క్షురాలు కీర్తిరెడ్డి సింధూర్ సంఫీభావ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీకి మహిళలు, యువతులు ప్రత్యేక ఆకర్షణగానిలిచారు.దారి పొడవున పూలవర్షం, దేశభక్తి, సైనికుల డీజే పాటలు, ముువ్వ న్నెల జెండాలు రెపరెపలాడాయి.మహిళ సైనికాధికారులుఖురేషి, వ్యోమికాసింగ్ జయహో అంటూ మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాలమూరు ప్రజలు, మహిళలు నారీ శక్తికి జేజేలు నినదించారు. భారత్ మాతాకీ జై.. జై జవాన్ జై కిసాన్, జై నారిశక్తి నినాదాలతో పాల మూరు పుర వీధులు మర్మోగాయి. సైనికుడికి సన్మానం ఆపరేషన్ సింధూర్ లో ప్రత్యక్షంగా పాల్గొన్న జవాన్ రాఘవేందేర్ సైతం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవేందేర్ ను ఎంపి డీకే అరుణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం పాకిస్థాల్ లాగా అనైతికదాడులు చేయలేదని, పెహెల్గాం ఘటన తరవాత దేశంలోని ప్రతి ఒక్కరి రక్తం మరిగి పోయిందన్నారు.మాతోటి మహిళలనుదుటి సింధూరం తుడిచేసిన కుక్కలను ఎప్పుడు వేటాడు తామని ప్రతీకారంతో రగిలిపోయామన్నారు. ఆడబిడ్డల కోసమే ఈఆపరేషన్ సింధూర్ పేరుపెట్టా రని గుర్తుచేశారు. అందుకే ఈ ఆపరేషన్ సింధూర్ బాధ్యతలను కూడా ఇద్దరు మహిళా సైనికధికా రులకే అప్పగించారని, వాళ్లే మన వీర నారిమణులు వైయోమిక సింగ్, సోఫియా ఖురేషి 30 నిమిషాల్లో ముగించారు చెప్పారు. ఉగ్రవాదమేపాకిస్థాన్‌కు బలమని, అందుకే ఉగ్రవాదాన్ని.. అంతం చేయడమే మన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరాదరణ ఆరోపణలపై న్యాయస్థానంలోనే తేల్చుకుంటాం

◆ మేఘారెడ్డి నీచరిత్ర ఏందో నియోజకవర్గ ప్రజలకు తెలుసు..

◆ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసి ప్రజల ఓట్లు దండుకున్నావ్

◆ 18 నెలలు గడుస్తున్న పెబ్బేరు సంత భూమి సంగతి ఏమైంది?

◆ మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్, పెబ్బేరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ, పెబ్బేరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్

వనపర్తి క్రైమ్, మే 19 ప్రభాతవార్త: ఒక కుంట భూమి కబ్జా చేసిన రాజీనామాకు సిద్ధం. నువ్వు సిద్ధమా నిరాదరణ ఆరోపణలపై న్యాయస్థానంలో తేల్చుకుంటామని మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ హెచ్చరించారు.సోమవారం మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మెగారెడ్డి 8ఏళ్ల క్రితం నీచ చరిత్ర ఏందో ప్రజలకు తెలుసని తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ అర్హత సాధించి కోట్లు సంపాదించుకొని అన్నం పెట్టిన వాడికి సున్నం పెట్టడం నీ నీచమైన చరిత్రకు నిదర్శనమని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు నిరంజన్‌రెడ్డి మీద లేనిపోని ఆరోపణలు చేసి 90 మందితో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసి ఎమ్మెల్యేగా గెలిచావని గుర్తు చేశారు.ఎంపీ రఘు నందన్ రావు, తొలివెలుగు రఘుతో కుమ్మక్కై 100 ఎకరాల భూమి కబ్జా చేశాడనీ నేను నిరూపిస్తానని చెప్పావు నువ్వు ఆ మాటలకు కట్టుబడి ఉండ కుండా మాట్లాడడం నీకుతగునా అని ప్రశ్నించారు. కబ్జా కాదు సర్దుబాటు చుండూరు శివారులో మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి 16 ఎకరాల మాత్రమే ఉందని, మిగతా 74 ఎకరాలు బంధువుల పేరిట ఉందని గుర్తు చేశారు. వ్యక్తిగత అధికారం అడ్డం పెట్టుకొని అధికారులపై ఒత్తిడి తెచ్చి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్‌కు ఫిర్యాదు చేసిన న్యాయస్థానంలో నిజమేగెలుస్తుందన్నారు. సంస్కారహీనంగా ఇక్కడ లేని కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడం నీకే దక్కింది. ఆరోపణలకు తగిన సమయంలో సమాధానంచెబుతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే మెగారెడ్డి అవగాహనతో మాట్లాడి సర్వే చట్టాల ప్రకారం కొన్ని భూముల్లో ఐదుశాతం ఎక్కువ తక్కువ సర్దుబాటు ఉంటుందని సర్వే నిపుణులు తెలియజేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. అనంతరం పెబ్బేరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి మాట్లాడుతూ పెబ్బేరు సంత స్థలం హరి హారాదులు ఏకమైనా సాధిస్తాం అన్న హామీ ఎక్కడ పోయిందని 35 ఏండ్లుగా న్యాయ స్థానాలలో ఉన్న భూమిని సామరస్యంగా పరిష్కరించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మీద దుష్ప్రచారం చేసి 30 ఎకరాలు నెలలోపు సాధిస్తానని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుని పెబ్బేరు ప్రజలను మోసం చేసావని కర్రెస్వామి ఆరోపించారు. వనపర్తిలో ఉన్న వివాదస్పద భూమి మాజీమంత్రి కబ్జా చేశాడని నిందా రోపణలు చేసిన నీవు 18 నెలలు గడిచిన నిరూపించలేకపోయామని ఆరోపణలు నిరూపణ చేయలేని నీవు రాజీనామా చేయాలని కర్రెస్వామి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేష్‌గౌడు, పట్టణ యువజన అధ్యక్షులు సూర్యవంశం గిరి,మార్క్‌ఫెడ్ డైరెక్టర్ విజయకుమార్, సోషల్ మీడియా కన్వీనర్ అశోక్, సునీల్ వాల్మీకి, రాము తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

◆ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ◆ ప్రజావాణికి 103 ఫిర్యాదులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, మే19 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలనుకలెక్టర్‌కి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ రాజీవ్‌యువ వికాసం పథకం త్వరితగతిన పూర్తి చేసి జూన్, 2వ తేదీన అర్హులకు మంజూరు చేయాలని. ఎస్సీ అభివృధ్ధి శాఖ, బీసీ అభివృధ్ధి శాఖలకు ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. మండల స్పెషల్ అధికారులు ఎంపిడిఓ లతో కలిసి అప్లికేషన్లను ఫైనలైజ్ చేసిప్రపోజల్స్ పంపించాలని అన్నారు. మొదటి దశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు మార్క్ ఔట్ చేసి గ్రౌండింగ్ చేయాలని మండల ప్రత్యేక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు,జెడ్పీసీఈవో వెంకటరెడ్డి, డి.ఆర్.డి.ఓ. నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు వినతి

గద్వాల, మే 19,ప్రభాతవార్త: కన్వినర్ స్మృతి వనంలో సౌకర్యాలు కల్పించాలని సోమవారం ప్రజావాణిలో సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కె.మోహన్ రావు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. రాజీవ్ మార్గ్ లోని స్మృతి వనంలో కనీస వసతులు, సుందరీకరణం చేయుటకు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.స్మృతి వనంలో యోగా కేంద్రం, స్త్రీ పురుషులకు మరుగుదొడ్లు, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని మహిళలకు టాయిలెట్స్,పిల్లలకు ఓపెన్ జిమ్, సీనియర్ సిటిజన్లకు డే కేర్ సెంటర్ అందులో టీవీ న్యూస్ పేపర్ ఏర్పాట్లు చేయాలని, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, విద్యుత్తీకరణ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కి వినతిపత్రం మోహన్ ఇచ్చారు.అదేవిధంగా 17వవార్డు కొత్త హౌసింగ్ బోర్డ్ లో అన్యాక్రాంతమైన చేసిన వ్యక్తి ఇంటి నెంబర్లను 13101/ఏ/ అసెస్మెంట్ చేసుకొని ప్రాపర్టీ టాక్స్, అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. మున్సిపల్ రికార్డులో రద్దు చేయడం జరిగిందన్నారు. అందుకుగాను కలెక్టర్ రిజిస్టర్ కాబడిన దస్తావేజులు రద్దు చేయడం కొరకు ఆదేశాలు, సంబంధిత సబ్ రిజిస్టర్‌కి ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నాలుగు కేసులు నమోదు

అలంపూర్, మే 19 ప్రభాతవార్త: మండల పరిధిలోని ర్యాలంపాడ్ బ్రిడ్జి సమీపంలో ఎస్ఐ వెంకటస్వామి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురు వ్యక్తులను ఉదించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా మద్యం సెవీంచి వాహనం నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ తెలిపారు.

ఫిట్నెస్ లేని బస్సులు రోడ్ల పైకి వస్తే చర్యలు తప్పవు

◆ జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి మానస

వనపర్తి ప్రతినిధి మే 19 ప్రభాతవార్త : నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులు నడుపుతూ ఫిట్‌నెస్ లేని వాహనాలు రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి మానస పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని దీగివీ వీడియో కార్యాలయంలో అన్ని ప్రైవేట్ స్కూల్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్‌తో పాటు సేఫ్టీ నేమ్స్ ఫైర్ బాక్స్ ఫస్ట్ ఐడి కిట్ ఎమర్జెన్సీ డోర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. బస్సులో కేర్ టీచర్ పిల్లలకి అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకొని బస్సును సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్క స్కూల్ బస్సు కు ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఫిట్నెస్ తప్పనిసరి అని తెలిపారు.

ఫిర్యాదుదారులకు తక్షణమే న్యాయం చేయాలి

- ప్రజావాణిలో వినతులు స్వీకరించిన ఎస్పీ డి.జానకి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ జానకీ

మహబూబ్‌నగర్ బ్యూరో, మే19 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఫిర్యాదులకు సంబంధించి సదరు ప్రాంతాలలోని సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదు దారులకు తక్షణంగా న్యాయం జరగాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ప్రజల భద్రత, న్యాయం, నమ్మకాన్ని పెంపొందించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఆమె పేర్కొన్నారు. అంతే కాకుండా, పోలీసు వ్యవస్థపై ప్రజలు నమ్మకంతో ముందుకు రావాలని, ఎవరికైనా న్యాయం ఆలస్యం అవుతున్నా, లేదా సమస్యలుఎదురవుతున్నా,నేరుగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకొని,బాధితులకు సత్వర న్యాయం చేయడమే తన బాధ్యతగా భావిస్తున్నానని ఎస్పీ తెలిపారు.

ఊటీని లూటీ చేశారు : అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట నియోజకవర్గానికి పైలట్ ప్రాజెక్ట్ ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. గత ప్రభుత్వంలో ఊటీ లాంటి నల్లమల్ల ప్రాం తాన్ని లూటీ చేశారని దుయ్యబట్టారు. నల్ల మల్ల టూరిజం కోసం రూ.100కోట్లు కేటాయించాలని అడుగు వరకు రోడ్డు విస్తరించాలని అచ్చంపేటకు స్పోర్ట్స్ పాఠశాలను కేటాయించాలని, ఇందిరమ్మ ఇంట్లో 1000అదనంగా ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే కోరారు.నల్లమల ముద్దుబిడ్డ ఈప్రాంతానికి చేయాల్సిన మరిన్ని కార్యక్రమాలు,పనులకు సంబంధించి ప్రత్యేకంగా తయా రు చేసిఅందజేస్తామని పేర్కొన్నారు.పోడు భూములకు పట్టాలిచ్చి, సౌర విద్యుత్, నీటి వసతి కల్పిస్తున్న సర్కారుగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

గత ప్రభుత్వంలో ఐటీడీఏ నిర్వీర్యం : మంత్రి సీతక్క

గతంలో కేసీఆర్ పోడు భూములను కబ్జా చేసుకుంటే మన సీఎం రేవంత్‌రెడ్డి భూములకు పట్టాలి ఇచ్చి నేడు సౌర విద్యుత్ తో పాటు నీటి సౌకర్యం అందిస్తున్నారని మంత్రి సీతక్క తెలిపారు. గత ప్రభుత్వంలో ఐటీడీఏ ను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఐటీడీఏకు పిఓ ను కేటాయించాలని సీఎంను కోరారు. గతంలో ఐటిడిఏ పరిధిలో 29 శాఖలు ఉండేవని ప్రస్తుతం 56 శాఖలు మాత్రమే ఉన్నాయి అన్నారు.ఐటిడిఏ శాఖలో పోస్టను భర్తీ చేసిబలోపేతం చేసి గిరిజనులకు ఆదివాసీలకు ప్రభుత్వ సేవలు మరిన్ని అందజేయాలని కోరారు.

చాలా గొప్ప కార్యక్రమం: మంత్రి జూపల్లి కృష్ణారావు

ఇందిరా సౌర గిరి జలవికాసం పథకం చాలా గొప్పదని, గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపానుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రెండు లక్షల మందికి పైగా గిరిజనులకు పదకం ద్వారా లబ్ధి చేకూరాలని ఉందని 100సబ్సిడీతో వివిధ రకాల పథకాలు అమలు కానున్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేస్తే వాటి మిత్రులు కట్టడానికే సరిపోతుందని, అయినా కూడా ఆరు నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో అద్భుత కార్యక్రమాలు చేపట్టిందని రైతులకు సంక్షేమం ఫలాలు అందజేస్తుందన్నారు.

ఆదివాసీలను కాపాడుకుంటున్నది కాంగ్రేస్సే : ఇంఛార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ

ఆదివాసీలను కాపాడుకుంటూ 25 లక్షల ఎకరాల భూమిని వారికి పంపిణీ చేసి పట్టాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. ఇందిరా సౌరగిరిజల వికాసం భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు.గత ప్రభుత్వం ధరణి పేరుతో దోపిడీ చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చాకే వర్గీకరణ చేపట్టామని,పేదలకు సన్నబియ్యం అందజేశామని పేర్కొన్నారు. భూముల ఆదివాసీలను,కాపాడుకుని కాంగ్రెస్, ఇందిర జలవికాసం,భారతలో కాంగ్రెస్ స్కీమ్,25లక్షల ఎకరాల భూ పంపిణీ చేసింది, హక్కు కల్పించింది, గత ప్రభుత్వంలో ధరణి దోపిడి, వర్గీకరణ చేసింది మేమే, సన్న బియ్యమా ఇచ్చింది, 200 యూనిట్ల ఉచిత విద్యు త్తు మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం లాంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

పాలమూరు బిడ్డగా గర్వపడుతున్నా..

మొదటి పేజీ తరువాయి భాగం..

శిల్పారామం పక్కన మూడున్నర ఎకరాల్లో స్థలం కేటాయించి వారి ఉత్పత్తులను అమ్ముకోవడానికి అదాని, అంబానీలతో పోటీ పడే విధంగా చేశామన్నారు. అలాగే రాబోయే రోజుల్లో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని.. ఒక ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడి ఎదిగితే ఆ కుటుంబం, ఆ ప్రాంతం ఎదుగుతుందని తెలిపారు. ఈ విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.రైతులను, నిరుద్యోగులు, విద్యార్థులను ఆదుకున్న ఘనత తమకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాము వచ్చిన మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వ ఉద్యోగాలు60 వేలు ఇవ్వగా ప్రైవేట్ ఉద్యోగాల్లో కూడా చోటు కల్పించినట్లు తెలిపారు. అదే విధంగా 12 యూనివర్సిటీల్లో వైస్ఛాన్సలర్లను నియమించినట్లు అప్పుడే సరైన విద్య అందుతుందని అందుకు తార్కాణంగా వారిని నియమించినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోయంగ్ ఇండియా ఇంటిగ్రేషన్ స్కూళ్ళను కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే హైదరాబాద్కు ప్రపంచ దిగ్గజ కంపెనీలను తీసుకురావడం జరిగిందని... ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెంబర్‌వన్ రాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే శాంతిభద్రతల విషయంలో సైతం తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచినట్లు కేంద్ర ప్రభుత్